క్లుప్తంగా

ఎమ్మెల్యే ఉగాది శుభాకాంక్షలు

గుడివాడటౌన్ : నియోజకవర్గ ప్రజలకు గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. శోభ కృత్‌నామ సంవత్సరంలో ప్రజలు ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో ఉండాలని ఆయన కోరారు.

ప్రజాసేవపై దృష్టి పెట్టండి

గుడివాడటౌన్: పురపాలక సంఘ పరిధిలో ప్రజలకు సేవలందించడంలో సచివాలయ, మెప్మా ఉద్యోగులు దృష్టిపెట్టాలని డీఆర్‌డీఏ పీడీ ప్రసాద్ కోరారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం కౌన్సిల్ సమావేశం హాలులో మంగళవారం మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సమస్యలపై దృష్టి సారించాలన్నారు. హౌసింగ్ డీఈ రామోజీనాయక్, ఏఈ సుబ్బారావు, అసిస్టెంట్ కమిషనర్ టీవీ రంగారావు, వార్డు ఎమినిటీస్, వెల్ఫేర్, హెల్త్, ఎడ్యుకేషన్ కార్యదర్శులు, కమ్యూనిటీ ఆర్గనైజర్‌లు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

గుడివాడటౌన్ : అగ్నిప్రమాదాల విషయంపై సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని రీజినల్ ఫైర్ ఆఫీసర్ స్వామి అన్నారు. మంగళవారం ఆయన జిల్లా ఫైర్ ఆఫీసర్ జె.అంజనేయులుతో కలిసి స్థానిక ఫైర్ స్టేషన్‌లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ఎక్కువగా గ్రామీణ ప్రాంతాల్లో అగ్నిప్రమాదాలు చోటుచేసుకుంటాయన్నారు. పట్టణాల్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌ల వలన కూడా ప్రమాదాలు అధికమయ్యాయని తెలిపారు. సిబ్బంది వాహనాలను పూర్తి కండీషన్లో ఉంచి అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో లీడింగ్ ఫైర్‌మ్యాన్ యు శ్రీనివాసరావు, కె సంజీవరావు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు అవగాహన

గుడ్లవల్లేరు: రోడ్డు ప్రమాదాల నివారణకు గుడ్లవల్లేరు, కూరాడలోని ఆటో డ్రైవర్లకు మంగళవారం ఎస్.ఐ వి.ఏసేబు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆటోల్లో ఎక్కువ మంది ప్రయాణికులను ఎక్కించకూడదన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు అతి వేగం తగదన్నారు. కార్యక్రమంలో ఆటో డ్రైవర్ల యూనియన్ నాయకులు, డ్రైవర్లు, పోలీసులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం అవసరం

మొవ్వ: పోషణ పక్వాడాలో భాగంగా పోషక విలువలు కలిగిన ఆహారంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం మొవ్వ గ్రామంలోని జేజే నగర్‌లో సీడీపీవో పి.భానుమతి, గ్రామ సర్పంచ్ తూము పూర్ణ చంద్రరావు ప్రారంభించారు. చిరు ధాన్యాల్లో పీచు పదార్థాలు, కాల్షియం, ఐరన్, గుడ్ కొలెస్ట్రాల్ లాంటి పదార్థాలు అధికంగా ఉంటాయని, రక్తపోటు, గుండె జబ్బులు, క్యాన్సర్ లాంటి వ్యాధులను దూరంచేయటానికి ఉపయోగపడతాయని సీడీపీవో వివరించారు. జి.మౌనిక, సూపర్వైజర్ ఎ.సలీమున్నీసా, అంగన్‌వాడీ కార్యకర్తలు బి.ఝాన్సి, జీ లక్ష్మీ, కే మల్లి, జీ ఎస్ గోపి, ఎస్.నాగమల్లేశ్వరి, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.
కైకలూరు: పోషణ్ పక్వాడా కార్యక్రమం భుజబలపట్నం, గోపవరం, ఆటపాక, కలిదిండి మండలం కోరుకొల్లు అంగన్‌వాడీ సెంటర్లలో మంగళవారం ఐసీడీఎస్ కైకలూరు ప్రాజెక్టు సీడీపీఓ బి.ఆనంద్ నిర్వహించారు. సర్పంచ్‌లు గురజాల రామతులశి, వసంతకుమారి, బట్టు లీలా కనక దుర్గా, తలారి మణిమ్మ, ఎంపీటీసీ సభ్యుడు పెన్మెత్స సూర్యనారాయణరాజు, వేణు, సూపర్ వైజర్లు లావణ్య, షాహిదాఖానమ్ పాల్గొన్నారు.

ప్లేట్లు, గ్లాసుల పంపిణీ

గుడ్లవల్లేరు: వడ్లమన్నాడు జెడ్పీ హైస్కూల్లో విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులను మంగళవారం పంపిణీ చేశారు. మండా నాగేశ్వరరావు, భారతమ్మ దంపతుల జ్ఞాపకార్థం ఈ కార్యక్రమాన్ని కొండలమ్మ ఆలయ మాజీ డైరెక్టర్ మండా దుర్గాప్రసాద్ ఆర్థిక సాయంతో అందించారు. రాగి జావ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వ్యవసాయ సలహా కమిటీ జిల్లా డైరెక్టర్ పెన్నేరు ప్రభాకరరావు, సర్పంచి కటికల జ్యోతిలత, దిలీప్‌కుమార్ ప్రవీణ్ పాల్గొన్నారు.

రాగిజావ ఆరోగ్యానికి మేలు

- విద్యార్థులకు రాగిజావ పంపిణీ
- పలు పాఠశాలల్లో ప్రారంభం



భుజబలపట్నం స్కూల్‌లో రాగి జావ అందిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్



తాడంకిలో సీఎం జగన్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేస్తున్న విద్యార్థులు

కైకలూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి విద్యార్థుల పట్ల చూపుతున్న శ్రద్ధకు నిదర్శనం రాగి జావ పంపిణీ అని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) కొనియాడారు. కైకలూరు మండలం భుజబలపట్నం, కలిదిండి మండలం కాళ్లపాలెం పాఠశాలల్లో జగనన్న గోరుముద్దలో భాగంగా రాగి జావ పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఎంపీపీ అడవి కృష్ణ, చందన ఉమామహేశ్వరరావు, జెడ్పీటీసీ కురేళ్ల బేబీ, సర్పంచ్ గురజాల రామతులశి, వైస్ ఎంపీపీలు జహీర్, కనకదుర్గారాణి, ఎంపీటీసీ సభ్యులు సూర్యనారాయణరాజు, పేటేటి రామకృష్ణ, కోఆప్షన్ సభ్యులు శ్యామ్‌సుందర్, ఎంఈఓలు డి.రామారావు, నరేష్‌కుమార్, భుజబలపట్నం హెచ్‌ఎం ఎస్‌ఎల్ లక్ష్మీరాజేశ్వరి, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ప్రతాప్ కుమార్, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు శివాజీ, సర్పంచ్‌ల సంఘ మండలాధ్యక్షుడు బలరామరాజు, వాసవి రవి, గురజాల వేణు, సీఐ వైవీఎల్ నాయుడు తదితరులు పాల్గొన్నారు. కైకలూరులో మండలం వెలంపేట స్కూల్‌లో సర్పంచ్ దానం మేరీ నవత్నకుమారి, జెడ్పీటీసీ సభ్యురాలు కురేళ్ల బేబీ, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు భత్రాజు శివాజీలు రాగి జావ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కైకలూరు ఉర్దూ స్కూల్‌లో ఏఎంసీ చైర్‌పర్సన్ దండే పుష్పలత, ఎంపీటీసీ సభ్యురాలు బోడిచర్ల స్వాతి రాగి జావను విద్యార్థులకు పంపిణీ చేశారు. అబ్దుల్ అమీద్, సమయం రామాంజనేయులు, దండే రవిప్రకాష్, సురేష్ పాల్గొన్నారు. కైకలూరు జిల్లా పరిషత్ ఓరియంటల్ స్కూల్‌లో జెడ్పీటీసీ సభ్యురాలు కురేళ్ల బేబీ, సర్పంచ్ దానం మేరీ నవరత్నకుమారి రాగి జావను విద్యార్థులకు అందించారు. హెచ్‌ఎం కట్టా విష్ణుమూర్తి, ఉపాధ్యాయులు శ్యామ్‌సుందర్, రామ బ్రహ్మం, శ్రీనివాస్, కిషోర్ పాల్గొన్నారు.
పామర్రు: స్థానిక జెడ్పీ హైస్కూల్‌లోని విద్యార్థులకు మంగళవారం రాగిజావను పామర్రు ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్ విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మంగళవారం, గురువారం, శనివారం నాడు బెల్లంతో కూడిన రాగి జావ అందిస్తారన్నారు. జెడ్పీటీసీ కె.స్వరూపరాణి, వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, ఎంపీటీసీ తాడిశెట్టి శ్రీనివాసరావు, ఎంపీడీవో వై.రామకృష్ణ, ఎంఈవో పి.విజయలక్ష్మి, పాఠశాల హెచ్‌ఎం ఎస్.పద్మజ, ఉపాధ్యాయురాలు సుబ్బమ్మ విద్యార్థులు పాల్గొన్నారు.

జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం

పామర్రు(పమిడిముక్కల): పమిడిముక్కల మండలం తాడంకి గ్రామంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్, రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ కంభపు రాంబాబు ఈ కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. తాడంకి జెడ్పీ హైస్కూలులో గ్రామ సర్పంచ్ జంపాన ధనలక్ష్మి చేతులమీదుగా విద్యార్థులకు రాగిజావ పంపిణీ చేశారు. తొలుత విద్యార్థులు అందరూ కలిసి థ్యాంక్యూ సీఎం జగన్‌మామ అంటూ సీఎంజగన్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. తాడంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఎం.శారద కాంత, వెల్ఫేర్ అసిస్టెంట్ ప్రవంతి, సీఆర్పీ టీ బిందు, జీఎంఎస్‌కే దుర్గా భవాని, మండల సోషల్ మీడియా కో కన్వీనర్ కూచిపూడి రాంబాబు పాల్గొన్నారు. అగినపర్రు జెడ్పీహైస్కూల్‌లో సర్పంచ్ కోట మణిరాజు ఆధ్వర్యంలో కార్యక్రమంనిర్వహించారు. హెచ్‌ఎం గొట్టిపాటి స్వరాజ్యలక్ష్మి, సీఆర్పీ నాగమణి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. కురుమద్దాలిలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో గ్రామ సర్పంచ్ గోట్రు విజయభారతి విద్యార్థులకు రాగిజావను అందజేశారు. పార్టీనాయకులు బుజ్జి, హెచ్‌ఎం వాణిశ్రీలుపాల్గొన్నారు.



భట్లపెనుమర్రులో రాగిజావ పంపిణీ చేస్తున్న ఎంపీపీ కొండేటి ఇందిర



పాములలంకలో జావ పంపిణీ చేస్తున్న వైస్ ఎంపీపీ వెంకటేశ్వరరావు

భట్లపెనుమర్రు(మొవ్వ): విద్యార్థుల్లో పౌష్టికాహార లోపాన్ని, రక్త హీనతను తగ్గించటానికి రాగిజావ ఎంతగానో ఉపయోగపడుతుందని మొవ్వ ఎంపీపీ కొండేటి ఇందిర పేర్కొన్నారు. మొవ్వ మండలం భట్లపెనుమర్రులోని జెడ్పీ పాఠశాలలో మంగళవారం మధ్యాహ్న భోజన పథకంలో జగనన్న గోరుముద్ద మెనూలో తాజాగా చేర్చిన రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీపీ ప్రారంభించారు. మండలంలోని 59 పాఠశాలల్లో 3600 మందికి పంపిణీ చేసినట్లు ఎంఈవో ఎస్.శివశంకరరావు తెలిపారు. హెచ్‌ఎం చిలుకూరి బాలసుబ్రహ్మణ్యేశ్వరరావు, సర్పంచ్ మట్టా ఇందిర, వైస్ సర్పంచ్ చలసాని వెంకటరత్నం, పీఎంసీ చైర్మన్ పెనుమత్స సురేష్, నాయకులు కొండేటి చందు తదితరులు పాల్గొన్నారు.
వానపాముల(పెదపారుపూడి): మండలంలోని వానపాముల హైస్కూల్‌లో మంగళవారం ప్రభుత్వం అందిస్తున్న రాగి జావాను విద్యార్థులకు ఎంపీపీ గోగం సురేష్ అందజేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీవో టి.సీతామహాలక్ష్మి, ఎంఈవో బి.శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ పాతూరి రమేష్, హెచ్‌ఎం పి.రాఘవేంద్రరావు పాల్గొన్నారు.



రాగి జావ అందజేస్తున్న ఎంపీపీ గోగం సురేష్, ఎంపీడీవో తదితరులు



పామర్రులో రాగి జావ అందిస్తున్న ఎంపీపీ అశోక్‌కుమార్, జెడ్పీటీసీ స్వరూపరాణి

తోట్లవల్లూరు: మండలంలోని పాములలంక మండల పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు రాగిజావ పంపిణీని సర్పంచ్ శీలం రమేష్‌తో కలిసి మంగళవారం వైస్ ఎంపీపీ మెల్లంపల్లి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఉపాధ్యాయులు శేషుకుమారి, రాయల్, పాల్గొన్నారు.
గుడివాడటౌన్: పట్టణ పరిధిలోని అన్ని పాఠశాలల్లో ఉదయం 12 గంటలకు రాగిజావ పంపిణీ చేశారు. ఎంఈవో, ప్రధానోపాధ్యాయులు, విద్యాకమిటీ అధ్యక్షులు, ప్రతినిధులు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జ్‌ల సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి మంగళ, గురు, శనివారాల్లో దీనిని అందజేస్తారన్నారు. నందివాడ మండలంలో పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు రాగిజావ పంపిణీ చేశారు.
ముదినేపల్లి రూరల్: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో రాగిజావ పంపిణీ కార్యక్రమం మంగళవారం అట్టహాసంగా ప్రారంభమయ్యింది. సర్పంచ్‌లు, ఎంపీటీసీల సభ్యులు విద్యార్థులకు రాగిజావ పంపిణీ చేశారు. ముదినేపల్లి జెడ్పీహైస్కూల్లో జెడ్పీటీసీ సభ్యురాలు ఈడే వెంకటేశ్వరమ్మ, సర్పంచ్ నిమ్మగడ్డ కైకమ్మ రాగిజావ పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి జగనన్న విద్యార్థుల్లో శారీరక ధృడత్వాన్ని పెంచేందుకు రాగిజావ పంపిణీ చేపట్టారని వారు చెప్పారు.
మండవల్లి: మండవల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల-1, ఎంపీపీ స్కూల్-2లో మంగళవారం విద్యార్థులకు రాగిజావ అందజేశారు. హైస్కూల్‌లో వైఎస్సార్ సీపీ నాయకులు మెండా సురేష్, హెచ్‌ఎం జి.వెంకటేశ్వరరావు రాగిజావ అందించారు. ప్రాథమిక పాఠశాల-1, -2లలో ఆయా హెచ్‌ఎంలు ఉపాధ్యాయులు కలిసి రాగిజావ అందించారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మండవల్లి మండలం కానుకొల్లు హైస్కూల్‌లో సర్పంచ్ థామస్, హెచ్‌ఎం మాధవకుమార్, ఉపాధ్యాయులు రాగి జావ అందజేశారు.

గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

- ఎమ్మెల్యే డీఎన్నార్
- కాళ్లపాలెంలో గడప గడపకు మన ప్రభుత్వం



కాళ్లపాలెంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డీఎన్నార్, నాయకులు

కైకలూరు: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గుర్తించిన పనులను అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణం పరిష్కరించే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. కలిదిండి మండలం కాళ్లపాలెంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. సంక్షేమ పథకాల వివరాలను తెలిపే కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు అంతర్గత రహదారులు, విద్యుత్ స్తంభాలు, ఆధార్ కార్డులలో వయసు తక్కువగా ఉండటం వంటి సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఎంపీపీలు చందన ఉమామహేశ్వరరావు, రామిశెట్టి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు బొర్రా సత్యవతి, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి శ్రీదేవి, ఏలూరు జిల్లా వైఎస్సార్ సీపీ సేవాదళ్ అధ్యక్షుడు బలే నాగరాజు, వైస్ ఎంపీపీలు కూసంపూడి కనక దుర్గారాణి, కట్టా నాగలక్ష్మి, గ్రామ ఉప సర్పంచ్ పేటేటి దొరబాబు, ఎంపీటీసీ పేటేటి రామకృష్ణ, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పీఏసీఎస్ అధ్యక్షులు, ఎస్సై మణికుమార్, విద్యుత్‌శాఖ ఏఈ మల్లికార్జునరావు, గ్రామ సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ముదినేపల్లి రూరల్: మండలంలోని గురజ, బొమ్మినంపాడు గ్రామాల్లో ఖాళీ అయిన రెండు వలంటీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ పి.మల్లీశ్వరి మంగళవారం కోరారు. ఆన్‌లైన్ ద్వారా ఈనెల 26లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అభ్యర్థులు పదో తరగతి ఉత్తీర్ణులై 35 సంవత్సరాల్లోపు వయస్సు ఉండాలని పేర్కొన్నారు.

సమస్యల పరిష్కారంలో అలసత్వం వద్దు



ఎమ్మెల్యేకు సమస్యలు వివరిస్తున్న స్థానికులు

గుడివాడటౌన్ : చిన్ని చిన్ని సమస్యలను సైతం పరిష్కరించకుండా దీర్ఘకాలం అపరిష్కృతంగా ఉంచవద్దని ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) అధికారులకు సూచించారు. మంగళవారం స్థానిక రాజేంద్రనగర్ లోని ఆయన నివాసంలో నియోజకవర్గానికి చెందిన పలువురు ఎమ్మెల్యేను కలిసి తమ సమస్యలను వివరించారు. వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్‌చేసి సాంకేతిక ఇబ్బందులు ఉన్న సమస్యలను ఎందుకు పరిష్కరించడంలేదన్నారు. వెంటనే సమస్యను పరిష్కరించాలని నాని అధికారులకు సూచించారు.

సీఎం వైఎస్ జగన్ చిత్ర పటానికి క్షీరాభిషేకం



మొవ్వలో క్షీరాభిషేకం చేస్తున్న నాయీబ్రాహ్మణులు

మొవ్వ: ప్రతి దేవాలయంలో పాలక మండలిలో నాయీబ్రాహ్మణుడికి స్థానం కల్పించటం, కనీస వేతనం రూ.20 వేలు చేస్తూ జీవో నంబరు-110 చేయటం అభినందనీయమని కృష్ణా జిల్లా నాయీ బ్రాహ్మణ సంఘం డైరెక్టర్ మల్కాపురం కనకారావు పేర్కొన్నారు. ప్రధాన కూడలిలో మండల నాయీబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు కొమ్మూరి సాంబయ్య ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్ర పటానికి క్షీరాభిషేకం చేసి, కృతజ్ఞతలు తెలిపారు. నాయీ బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు నిడుమోలు ఏసుబాబు, ఆ సంఘం అధికార ప్రతినిధి వేణుబాబు, ఉయ్యూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నాగేశ్వరరావు, మండల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

పేదలకు రంజాన్ తోఫా పంపిణీ

పామర్రు: స్థానిక జమాతె ఇస్లామిహింద్ కార్యాలయంలో రంజాన్ ప్రారంభం సందర్భంగా పేదలకు రంజాన్ తోఫాను మంగళవారం అందజేశారు. జమాతె ఇస్లామి హింద్ అధ్యక్షుడు మున్వర్ పాషా మాట్లాడుతూ నిరుపేదలైన ముస్లింలతో పాటుగా ముస్లిమేతరులకు కూడా ఈ తోఫాలను అందజేశామని అన్నారు. అబ్దుల్లా ఉమ్రి, మూనుష్ షరీఫ్, ఆరిఫ్ పాల్గొన్నారు.

ట్రస్టు సేవలు ప్రశంసనీయం

ఎలకుర్రు(పామర్రు): ప్రత్యేక అవసరాలు గల చిన్నారులకు ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవలు ప్రశంసనీయమని వికలాంగుల, వృద్ధుల సంక్షేమ శాఖ ఉప సంచాలకు బి. రామ్‌కుమార్ అన్నారు. ఎలకుర్రు గ్రామంలోని కాశీనాథుని దుర్గాంబ బుచ్చయ్య (కేడీబీ) ట్రస్టు నిర్వహిస్తున్న ప్రత్యేక అవసరాలు గల మానసిక దివ్యాంగుల పాఠశాలలో మంగళవారం వరల్డ్ డౌన్ సిన్‌డ్రోమ్ సెలబ్రేషన్ డే నిర్వహించారు. దివ్యాంగులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.విజేతలకు నగదు బహుమతులను అందజేశారు. కేడీబీ ట్రస్టు నిర్వాహకులు కాశీనాథుని నాగేశ్వరరావు, ట్రస్టు ఇన్‌చార్జి అపూర్వ, కళాశాల ఇన్‌చార్జి వై.ప్రసన్న కుమారి, ఎలకుర్రుడే కేర్ సెంట్ ప్రిన్సిపాల్ వసుంధర,ప్రియాంక, స్వాతీ, వీణా దేవి పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

కైకలూరు: ముఖ్యమంత్రి సహాయ నిధి రూ.9.30 లక్షల చెక్కులు, ఎల్‌వోసీ పత్రాలను ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) వివిధ మండలాల్లో మంగళవారం అందజేశారు. కైకలూరు వైఎస్సార్ గ్రీన్ విలేజ్ వద్ద వెలమపేటకు చెందిన పెద్దింటి మోహన్‌రావుకు రూ.1.90 లక్షల చెక్కు, చింతలమోరులో పెదలంకకు చెందిన అంకాని కనకరాజుకు రూ.40 వేలు చెక్కు, గుర్వాయిపాలెంకి చెందిన లాము అనిల్ బాబుకి రూ.5.30 లక్షల ఎల్‌వోసీ మంజూరు పత్రం, భుజబలపట్నం హైస్కూల్‌లో పల్లెవాడకు చెందిన మరపట్ల విమలకుమారికి రూ.1.60 లక్షల విలువైన చెక్కును డీఎన్నార్ అందజేశారు. తొలుత చింతలమోరు గ్రామంలో రూ.1.50 లక్షలతో ఏర్పాటు చేసిన డైరెక్ట్ పంపింగ్ స్కీంను స్విచ్ ఆన్ చేసి ఎమ్మెల్యే ప్రారంభించారు.

ఆస్తిపన్ను వసూళ్లు వేగవంతం చేయండి

గుడివాడటౌన్: గ్రామాల్లో ఆస్తిపన్ను వసూళ్లు వేగవంతం చెయ్యాలని జిల్లా పంచాయితీ అధికారి ఎస్‌వీ నాగేశ్వర నాయక్ అన్నారు. స్థానిక ఎన్జీఓస్ హోమ్‌లోమంగళవారం డివిజన్ స్థాయి పంచాయతీ కార్యదర్శుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో రూ.లక్ష పన్ను బకాయిలు ఉన్నవారిని గుర్తించామని వారికి చివరి నోటీసులు ఇచ్చి ఆస్తులు జప్తు చెయ్యవలసిందిగా సూచించారు.

గుడివాడరూరల్: చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను పంచాయతీలు ఆదాయ వనరులుగా మార్చుకోవాలని డీపీవో నాగేశ్వరనాయక్ పేర్కొన్నారు. రామనపూడి గ్రామ పంచాయతీలో ఉన్న చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. సర్పంచ్ మీగడ మురళీధర్, ఈవోపీఆర్డీ దేవరపల్లి వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి ఆర్‌వీ కృష్ణ పాల్గొన్నారు.

కేసు రద్దు చేయాలి

గుడివాడటౌన్ : వీఆర్వో పాతూరి అనిల్ కుమార్‌పై అక్రమ కేసులు బనాయించడం దారుణమని జిల్లా వీఆర్వోస్ అసోసియేషన్ అధ్యక్షుడు కోసూరి అర్జునరావు అన్నారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయం ఎదుట డివిజన్ వీఆర్వోలు ధర్నా నిర్వహించారు. వీఆర్వోపై చేయిచేసుకున్న మహిళా కానిస్టేబుల్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆర్డీఓ పద్మావతికి వినతిపత్రం అందజేశారు.

రూ.2 లక్షల రుణం

కైకలూరు: నవరత్నాలు పేదలందరికీ ఇళ్ల పథకంలో భాగంగా లబ్ధిదారులకు ప్రభుత్వ బ్యాంకుల నుంచి రూ.2 లక్షల రుణం అందిస్తామని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. మండవల్లి మండలానికి చెందిన ఏడు గ్రామాల లబ్ధిదారులతో కైకలూరు జగనన్న గ్రీన్ విలేజ్‌లో మంగళవారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. మండవల్లి మండలంలోని నాలుగు కొల్లేటి గ్రామాలు, కైకలూరు సరిహద్దులో మూడు మండవల్లి మండల గ్రామాలకు అక్కడ భూములు లేని కారణంగా జిల్లా కలెక్టర్ సహకారంతో 540 మందికి ఇంటి పట్టాలు పంపిణీ చేశామన్నారు.ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామదుర్గా ప్రసాద్, జెడ్పీటీసీ సభ్యురాలు ముంగర విజయనిర్మల, తహసీల్దారుసతీష్, హౌసింగ్ డీఈఈ రమణమూర్తి, ఏఈ శేఖర్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుమ్మడి వెంకటేశ్వరరావు, ఎంపీడీఓ మల్లీశ్వరి, బలే నాగరాజు, బేతపూడి ఏసేబు రాజు, దార రమేష్, ముంగర గోపాలకృష్ణపాల్గొన్నారు.















